పత్రికాప్రకటన                                        కాకినాడ, జూన్ 21, 2018.

గ్రామాలలోని రెవెన్యూపరమైన భూమి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర భూ పరిపాలన ఛీఫ్ కమీషనర్ (సిసిఎల్ఏ) అనిల్ చంద్ర పునీతా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

గురువారంనాడు విజయవాడ నుండి సిసిఎల్ఏ పునీతా రాష్ట్రంలోని జాయింట్ కలక్టర్‌లు, జిల్లా రెవెన్యూ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులతో రెవెన్యూ పరమైన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు, రైతులకు వివిధ భూములకు సంబంధించిన సమస్యలు, ఇళ్ళ పట్టాలు, మీకోసం పిర్యాదులు, ముఖ్యమంత్రి హామీలు, ఇతర రెవెన్యూ పరమైన అంశాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుని వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పేద, బలహీన వర్గాలకు నిర్మిస్తున్న గృహ నిర్మాణానికి సంబంధించిన ఇళ్ళ పట్టాలు వెంటనే లబ్దిదారులకు జారీ చేయాలని, జూలై 5వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా అపరిష్కృతంగా ఉన్న సెక్షన్ 22ఎ క్రింద నిషిద్ధ ఆస్తుల జాబితాలలో ఉంచబడిన ఆస్తుల విషయమై అభ్యంతరములు మరియు చుక్కల భూములకు, మ్యూటేషనుకు సంబంధించిన పిర్యాదులను పరిష్కరించుట, అటవీ హక్కుల పట్టాల కొరకు మరియు భూమి హక్కుల నమోదు(ఆర్ఓఆర్ మ్యూటేషను) కొరకు మరియు సొసైటీ భూములు సభ్యుల పేరున నేరుగా పట్టాలు జారీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెక్షన్ 22ఎ కు సంబంధించిన సమస్యలను ప్రజలు ఈ గ్రామ సభల్లో పరిష్కరించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీకోసం కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇళ్ళ స్థలపట్టాలు, రుణ అర్హత కార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యూటేషన్లు వంటి సమస్యలపై అందిన పిర్యాదులు తక్షణమే పరిష్కరించాలని ఈ అంశాలపై జాయింట్ కలక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే ఇళ్ళపట్టాల జారీకి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, అలాగే జాతీయ రహదారుల విస్తరణలో భూ సేకరణ, భూములు, ఇతర ఆస్తులు కోల్పోయే వారికి నష్టపరిహారం చెల్లించడంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న పిర్యాదులు, అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎస్‌వివిఎస్ సుబ్బలక్ష్మి, సర్వే, భూ రికార్డుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూతన్ కుమార్, కలక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, సర్వే శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )